


ESTD : 1999

విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY

ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా

శుక్రవారం 22-05-2026 పేజీలు : 9


ఉమ్మడి పాలమూరు జిల్లా

## గులాబీ సభ్యత్వానికి ఇన్చార్జిలను నియమించిన: కేసీఆర్

గద్వాల మే 21 (విజన్ ఆంధ్ర)ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు ఇన్చార్జిలోనూ అధినేత కెసిఆర్ ప్రకటించారు. నియోజకవర్గాల ఇన్చార్జిలుగా మహబూబ్నగర్ వాల్యా నాయక్, నారాయణపేట రాజీవ్ సాగర్, జడ్చర్ల పాల్వాయి శ్రావణి, దేవరకద్ర పల్లె రవికుమార్, మక్తల్ దూడిమెట్ల బాలరాజ్, వనపర్తి ఎండి ఇతియాజ్, గద్వాల ఆంజనేయ గౌడ్, అలంపూర్ చల్లా వెంకటరామిరెడ్డి, నాగర్ కర్నూల్ జహంగీర్, అచ్చంపేట శుభప్రద్ ప్రభాత పటేల్ నూలీ, కల్వకుర్తి రజనీ సాయిచందు, కొల్లాపూర్ ఏ వెంకటేశ్వర రెడ్డి లను నియమించారు.

## సుగూరు దర్గాలో మొక్కు తీర్చుకున్న ఎమ్మెల్యే



పెబ్బేరు, మే 21 ( విజన్ ఆంధ్ర )పెబ్బేరు మండలం సూగూరు గ్రామంలోగురువారం సాయంత్రం హజరత్ సయ్యద్ షా ఖాద్రి ఉర్సు ఉత్సవాలకు విచ్చేసి అయన తన మొక్కు తీర్చున్నారు.అలాగే పెబ్బేరు పీజేపి ఫుట్ బాల్ గ్రౌండ్ లో హైమాస్ట్ లైట్లు ప్రారంభోత్సవం మరియు స్పోర్ట్స్ రూమ్ శంకుస్థాపన తదితర కార్యక్రమాలకు ఎమ్మెల్యే శ్రీ తూడి మెగా రెడ్డి,, గౌరవ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్,డీసీసీ అధ్యక్షులు శివసేన రెడ్డి, కలెక్టర్ ఆదర్శ్ సురభి విచ్చేశారు. ఈ కార్యక్రమానికి మార్కెట్ చైర్మన్ వైస్ చైర్మన్,డైరక్టర్లు మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మరియు ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక జిల్లా స్థాయి కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలి



నారాయణపేట ప్రతినిధి మే 21 ( విజన్ ఆంధ్ర) నారాయణ పేట జిల్లా కేంద్రంలోని గాయత్రి ఫంక్షన్ హాల్ లో ఈ నెల 22 న ఉదయం 9:30 గంటలకు నిర్వహించే జిల్లా స్థాయి ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర పశు సంవర్ధక, మత్స్యశాఖ, పాడి పరిశ్రమ అభివృద్ధి, క్రీడలు, యువజన సర్వీసుల శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి హాజరవుతున్నారనీ జిల్లా కలెక్టర్ సీ హెచ్ ప్రియాంక తెలిపారు. జిల్లా స్థాయి ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొని విజయ వంతం చేయాలని జిల్లా కలెక్టర్ కోరారు.

## తెలంగాణ భరోసా కేంద్రాలు ఇతర రాష్ట్రాలకు ఆదర్శం

– రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల్ల చిన్నారెడ్డి

– జోగులాంబ గద్వాల జోన్ డిఐజి ఎల్ ఎస్ చౌహన్



వనపర్తి మే 21 (విజన్ ఆంధ్ర బ్యూరో ):పోక్సో కేసుల బాధితులకు తదుపరి మానసిక క్షోభ కలగకుండా, వారి గోప్యతను కాపాడుతూ తగిన భద్రతను కల్పిస్తూ భరోసా కేంద్రాలు అండగా నిలుస్తున్నాయని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల్ల చిన్నారెడ్డి పేర్కొన్నారు. గురువారం వనపర్తి జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో డీఎస్పీ కార్యాలయ సమీపంలో ఏర్పాటు చేసిన భరోసా సెంటర్ ఏఆర్ పోలీస్ హెడ్క్వార్టర్స్లో నూతనంగా ఏర్పాటు చేసిన జిమ్ సెంటర్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల్ల చిన్నా రెడ్డి, తూడి మేఘా రెడ్డి, ఎల్ ఎస్ చాహన్ ముఖ్య అతిథులుగా హాజరై భరోసా కేంద్రం మరియు జిమ్ సెంటర్ను ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, జిల్లా ఎస్పీ సునీత రెడ్డి, అదనపు ఎస్పీ రాజేష్, ఏఆర్ అదనపు ఎస్పీ వీరారెడ్డి, మీనా తదితరులు పాల్గొన్నారు.



చిన్నారెడ్డి మాట్లాడుతూ,

మహిళలకు భరోసా కల్పించడమే భరోసా కేంద్రాల ప్రధాన లక్ష్యమని తెలిపారు. హింస, వేధింపులు మరియు లైంగిక దాడులకు గురైన మహిళలు, పిల్లలకు తక్షణ సహాయం, రక్షణ అందించేందుకు తెలంగాణ పోలీస్ విభాగ ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన 'భరోసా కేంద్రాలు' అద్భుతమైన ఫలితాలను ఇస్తున్నాయన్నారు. బాధితులకు ఒకే చోట అన్ని రకాల సేవలను అందించే లక్ష్యంతో రాష్ట్రవ్యాప్తంగా వీటిని విస్తరిస్తున్నట్లు తెలిపారు. మద్యం సేవించడం వల్లే అనేక వేధింపులు, సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని పేర్కొంటూ, ప్రజలు తమ అలవాట్లను మార్చుకుని మద్యం సేవనాన్ని తగ్గించాలని సూచించారు. "హెల్త్ ఈజ్ వెల్త్" అని పేర్కొంటూ ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టాలని కోరారు. పాత భవనాలను పునరుద్ధరించి వినియోగించడం కూడా మంచి అలవాటని తెలిపారు.

ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి మాట్లాడుతూ

ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక క్రీడా వారోత్సవాల్లో భాగంగా నిర్వహిస్తున్న క్రీడా కార్యక్రమాలు యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందిస్తాయని అన్నారు. ఆరోగ్యంగా ఉండాలంటే శారీరక

## నవాబ్‌పేట ఎస్సై విక్రమ్ బదిలీ: బీజేపీ శ్రేణుల సంబరాలు, ధర్నా



9 పేజీలో...

## క్రీడాలకు పుట్టిల్లు వనపర్తి జిల్లా

– జిల్లెల చిన్నారెడ్డి



వనపర్తి మే 21 (విజన్ ఆంధ్ర బ్యూరో ): రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు, క్రీడాకారులకు మంచి ప్రోత్సాహం కల్పిస్తుందని, వనపర్తి నుంచి ఫుట్బాల్ క్రీడలో అంతర్జాతీయ స్థాయికి క్రీడాకారులు ఎదగాలని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి సూచించారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాలను పురస్కరించుకొని నిర్వహిస్తున్న క్రీడా వారోత్సవాల్లో భాగంగా గురువారం పెబ్బేరు ఖేలో ఇండియా ఫుట్‌బాల్ మైదానంలో ఏర్పాటు చేసిన నూతన ఫ్లడ్‌లైట్లను స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి, క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ శివసేన రెడ్డి, జిల్లా

## వన మహోత్సవంలో మొక్కలు నాటేందుకు లక్ష్యంగా పెట్టుకున్న జిల్లా యంత్రాంగం

× జిల్లా అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్

వనపర్తి మే 21 (విజన్ ఆంధ్ర బ్యూరో ):వచ్చే వర్షాకాలంలో లక్ష్యం మేరకు మొక్కలు నాటి జిల్లాలో అటవీ శాతం పెంచాలని అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఎన్ ఖీమ్య నాయక్ ఆదేశించారు. గురువారం అదనపు కలెక్టర్ తన ఛాంబర్ లో 2026 సంవత్సరపు వన మహోత్సవ కార్యక్రమం పై సమీక్ష సమావేశం నిర్వహించారు. సంవత్సరం వనపర్తి జిల్లాలో ఇరవై లక్షలకు పైగా మొక్కలు నాటేందుకు లక్ష్యంగా పెట్టుకోవడం జరిగిందని తెలియజేశారు. వన మహోత్సవం లక్షం సాధించేందుకు జిల్లాలోని అన్ని ప్రభుత్వ శాఖలకు లక్ష్యాలను నిర్దేశిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఆయా ప్రభుత్వ శాఖల అధికారులు వారికి ఇచ్చిన లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. లక్ష్యం మేరకు మొక్కలు నాటేందుకు నర్సరీ లలో ఎత్తైన మొక్కలు అందుబాటులో ఉంచాలని సూచించారు. జూన్ మాసంలో రెండు వర్షాలు పడిన వెంటనే మొక్కలు నాటడం ప్రారంభించి మాసం చివరి వరకు పూర్తి



చేయాలన్నారు. త్వరగా మొక్కలు నాటే ప్రక్రియ పూర్తిచేస్తే సంవత్సరం మొత్తం పడే వర్షాల వల్ల బాగా ఎదుగుదల ఉంటుందని చెప్పారు. ఎవెన్యూ ప్లాంటేషన్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలని, పండ్ల మొక్కలు, ఈత, మునగ వంటి మొక్కలు అధికంగా నాటాలని సూచించారు. నాటిన మొక్కలకు జియో టాగింగ్ చేయాలని ఆదేశించారు. 2027 సంవత్సరానికి అవసరమైన మొక్కలు ఇప్పటి నుంచే నర్సరీల్లో మొక్కలు పెంచేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పిడి డి ఆర్ డి ఓ ఉమాదేవి, జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ భరోసా కేంద్రాలు ఇతర రాష్ట్రాలకు ఆదర్శం





దారుఢ్యం ఎంతో అవసరమని తెలిపారు. నల్లచెరువు మినీ ట్యాంక్‌బండ్ వద్ద రెండు జిమ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.

### డీఐజీ ఎల్ఎస్ చౌహాన్ మాట్లాడుతూ

పోక్సో కేసుల బాధితులకు ఒకే చోట న్యాయ సహాయం, మానసిక భరోసా కల్పించేందుకు తెలంగాణ ప్రభుత్వం 2018లో భరోసా కేంద్రాలను ప్రారంభించిందన్నారు. ఈ విధానం ఇతర రాష్ట్రాలకు కూడా ఆదర్శంగా నిలిచిందని తెలిపారు. బాధితుల వివరాలను గోప్యంగా ఉంచుతూ వారికి అవసరమైన సహాయం అందించడం భరోసా కేంద్రాల ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. అలాగే జిల్లా కలెక్టర్ సహకారంతో ఏఆర్ హెడ్‌క్వార్టర్స్‌లో జిమ్ ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రతి ఒక్కరూ శారీరక దారుఢ్యంపై దృష్టి పెట్టాలని సూచించారు.

### జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ

పోలీసులు మరియు యువత జిమ్ సెంటర్‌ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ?భరోసా కేంద్రాల ద్వారా బాధితులకు పోలీస్ స్టేషన్లు, ఆసుపత్రుల చుట్టూ తిరిగే అవసరం లేకుండా ఒకే వాతావరణంలో వైద్యం, చట్టపరమైన సహాయం, మానసిక కౌన్సెలింగ్ మరియు పునరావాసం కల్పిస్తున్నట్లు తెలిపారు.

### ఎస్పీ సునీత రెడ్డి మాట్లాడుతూ

పోక్సో మరియు రేప్ కేసుల బాధితులకు తదుపరి మానసిక క్షోభ కలగకుండా, వారి గోప్యతను కాపాడుతూ తగిన భద్రతను భరోసా కేంద్రాలు చేకూరుస్తున్నాయన్నారు. తెలంగాణ పోలీస్ మహిళా భద్రత విభాగం ఐజి చారు సిన్హా నేతృత్వంలో రాష్ట్రంలో మహిళా భద్రతకు అత్యధిక ప్రాధాన్యత పోలీసు శాఖ కల్పిస్తుందని తెలిపారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక క్రీడా, యువజన వారోత్సవాల్లో భాగంగా నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ టోర్నమెంట్‌లో పోలీస్ జట్టు విజేతగా నిలవగా, ఉపాధ్యాయుల జట్టు రన్నరప్‌గా నిలిచింది. అనంతరం పోలీసు సిబ్బందికి నూతన క్యాప్స్‌ను పంపిణీ చేశారు. డీఎస్పీలు బాలాజీ నాయక్, గిరి ప్రసాద్, మున్సిపల్ చైర్ పర్సన్ మాధవి ఇతర అధికారులు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ధాన్యం సేకరణను వేగవంతం చేయాలి...భారతీయ జనతా పార్టీ

పెబ్బేరు,మే 21 (విజన్ ఆంధ్ర ):భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షుడు క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో రైతుల దాన్య సేకరణ ను వేగవంతం చేయాలనీ, లేని యెడల పెద్దయత్తున ధర్నాలకు పిలుపు ఇస్తామని గురువారం తాసిల్దార్ ముట్టడి కార్యక్రమం నిర్వహించారు. మండల తహసీల్దార్ ఆఫీస్ ముట్టడి కార్యక్రమానికి విచ్చేసిన జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ రైతులు కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోలులో తరుగు పేరిట జరుగుతున్న మోసాలు, కొనుగోలులో ఆలస్యం కారణంగా ఆకాల వర్షాలతో రైతులు నష్టపోయే ప్రమాదం ఉందని కావున వెంటనే ధాన్యం కొనుగోలు చేయాలని డిమాండ్ చేయడం జరిగింది. తహసీల్దార్ ముట్టడి అనంతరం వినతి పత్రం ఇచ్చిన వారిలో జిల్లా ఉపాధ్యక్షులు మొగిలి రాఘవేంద్ర గౌడ్, జిల్లా కౌన్సిల్ మెంబర్ రంగస్వామి గౌడ్, పెబ్బేరు మండల అధ్యక్షుడు ఆడెం నాగరాజు, జిల్లా విద్యాసెల్ కన్వీనర్ నరసింహనాయుడు, ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులు చింతల రామకృష్ణ, కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకులు కశిరెడ్డి వెంకట్ రామ్ రెడ్డి , జిల్లా బీజేవైఎం నాయకులు చింతకాయల శివ, పట్టణ ప్రధాన కార్యదర్శులు సర్వేశ్వర్ గౌడ్,



మోతే రాఘవేంద్ర, గోనెలా అరవింద్, బాలకృష్ణ, మండల ప్రధాన కార్యదర్శిలు గోవిందునాయుడు, శాఖాపూర్ రఘు, గంధం శివ, బలరాం, వడ్డె ప్రసాద్, వడ్డే తిరుపతయ్య, సతీష్, విరాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## రైతుల ఆదాయం పెంచే దిశగా కేంద్రం కీలక నిర్ణయం

–బిజెవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి కదిరే మధు యాదవ్

వనపర్తి, మే 21 (విజన్ ఆంధ్ర బ్యూరో ): దేశ రైతాంగ సంక్షేమానికి



కేంద్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్‌కు సంబంధించి కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధరలు రైతులకు భారీ ఊరటనిచ్చే నిర్ణయమని బిజెవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి కదిరే మధు యాదవ్ అన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం రైతుల ఆదాయ వృద్ధి, వ్యవసాయ రంగ బలోపేతం లక్ష్యంగా తీసుకుంటున్న నిర్ణయాలు దేశవ్యాప్తంగా రైతుల్లో నూతన నమ్మకాన్ని పెంచుతున్నాయని క మధు అన్నారు. ఖరీఫ్ పంటల పెంపు కోసం కేంద్ర ప్రభుత్వం .2 లక్షల 60 వేల కోట్ల భారీ వ్యయాన్ని ఆమోదించడం రైతుల పట్ల కేంద్ర ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. పెట్టుబడి ఖర్చుకు కనీసం 50 శాతం లాభం జోడించి మీూా ధరలు నిర్ణయించడం రైతులకు నిజమైన భరోసా కల్పించే చర్యగా అభివర్ణించారు. రైతు కష్టానికి తగిన గిట్టుబాటు ధర కల్పించాలన్న సంకల్పంతోనే పలు పంటల మీూాలను గణనీయంగా పెంచిందని పేర్కొన్నారు. వరి కామన్ రకానికి క్వింటాల్‌కు .72 పెంచి .2441, గ్రేడ్–ఏ వరికి .2461 నిర్ణయించడం రైతులకు లాభదాయకమని తెలిపారు. జొన్నకు .4073, రాగికి .5205, సజ్జలకు .2900, ఉలవలకు .8200, మొక్కజొన్నకు .2410, నువ్వులకు రూ.10,346, సన్‌ఫ్లవర్‌కు .8343, పత్తికి .8667, వేరుశనగకు .7517 వరకు మీూా పెంపు ప్రకటించడం రైతుల పట్ల కేంద్ర ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనమన్నారు. ప్రస్తుతం వ్యవసాయ రంగం ఎదుర్కొంటున్న వ్యయభారం, ఎరువులు, విత్తనాలు, కార్మిక ఖర్చులు పెరుగుతున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం రైతుల ఆర్థిక స్థితిని మరింత బలోపేతం చేస్తుందని మధు యాదవ్ అభిప్రాయపడ్డారు. రైతు సంక్షేమమే దేశ అభివృద్ధికి పునాది అన్న దృక్పథంతో కేంద్ర ప్రభుత్వం ముందుకు సాగుతోందని కొనియాడారు. రాష్ట్రంలోని రైతులు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మీూాలను పూర్తిస్థాయిలో పొందేలా రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని స్పష్టం చేశారు. కొనుగోలు కేంద్రాలు, మార్కెటింగ్ వ్యవస్థ, మద్దతు ధర అమలు ప్రక్రియలను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. రైతాంగానికి అండగా నిలుస్తూ వ్యవసాయ రంగాభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న చారిత్రాత్మక నిర్ణయాలకు రాష్ట్ర రైతుల తరఫున కదిరే మధు యాదవ్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## ఇప్పట్లో నిరుద్యోగులకు ఉద్యోగాలు లేనట్లే

–బిఆర్ఎస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి గంధం పరంజ్యోతి

ఎద్దమందడి మే 21 (విజన్ ఆంధ్ర ) :నిరుద్యోగులకు సంవత్సరానికి రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని అబద్ధపు హామీలు ఇచ్చి,



నిరుద్యోగులను మోసం చేసిన ఘనత కాంగ్రెస్ కె దక్కిందని బిఆర్ఎస్ పట్టణ మాజీ కార్యదర్శి పరంజ్యోతి ఆరోపించారు.గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం వేసిన నోటిఫికేషన్ ద్వారా నియామక అయిన వారికీ పత్రాలు పంచి మేమే ఉద్యోగాలు ఇచ్చినామని చెప్పడం విడ్డురంగా ఉందనీ,కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులను మోసం చేసిందని అన్నారు, రేవంత్ రెడ్డి రెండున్నర సంవత్సరాలైనా నిరుద్యోగులకు ఎలాంటి ఉద్యోగాలు కల్పించలేదని, నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి అంచనకు మించి ఇంజనీరింగ్ కళాశాలలకు అనుమతిచ్చారని దానివల్ల లక్షల మంది విద్యార్థిని విద్యార్థులు నిరుద్యోగులుగా మారారని వారందరూ నేడు రోడ్డున పడ్డారని అన్నారు, జాబ్ కార్డు అంటివి, జాబ్ క్యాలెండర్ అంటివి, అంగన్వాడీలో ఉద్యోగాలు అంటివి, టీచర్ల ఉద్యోగాలాంటివి, పోలీసుల ఉద్యోగాలు అంటివి, గ్రామాధికారుల పోస్టు లాంటివి, సర్వేయింగ్ టెక్నికల్ పోస్టు లాంటివి, కండక్టర్ డ్రైవర్ పోస్ట్ లాంటివి, ఏ ఉద్యోగాలు వేయకుండా రెండున్నర సంవత్సరాలు గడుపుకుంటునరనీ అన్నారు. నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతున్నారని నిరుద్యోగులందరూ తగిన గుణపాఠం చెప్పే రోజు వస్తుందన్నారు.

# జూన్ 21న తెలంగాణ ఉద్యమకారుల సమ్మేళనం..

- గత ప్రభుత్వ హయాంలో ఉద్యమకారులకు లభించని ఆదరణ...
- ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పిడమర్తి రవి...



మక్తల్ మే 21 (విజన్ ఆంధ్ర )జూన్ 21వ తేదీన హైదరాబాద్ లోని ఇందిరా పార్క్ వద్ద తెలంగాణ ఉద్యమకారుల సమ్మేళనం రాష్ట్రస్థాయిలో నిర్వహిస్తున్నామని, మక్తల్ ,నారాయణపేట ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున ఉద్యమకారులు తరలివచ్చి సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పిడమర్తి రవి కోరారు. గురువారం మక్తల్ పట్టణంలోని ఐబి వద్ద నిర్వహించిన ప్రెస్ మీట్ లో మాట్లాడుతూ... తెలంగాణ ఉ ద్యమకారులకు సీఎం కేసీఆర్ నేతృత్వంలోని గత ప్రభుత్వంలో కేవలం కొద్ది మందికి తప్ప.. పెద్ద స్థాయిలో ఉద్యమకారులకు సరైన ఆదరణ లభించలేదని వాపోయారు. ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ ఉద్యమకారుల కోసం కేశవరావు నేతృత్వంలో కమిటీ వేశారని, పై స్థాయిలోని నాయకులను కాకుండా అట్టడుగు స్థాయిలో ప్రత్యేక రాష్ట్రం కోసం ఉద్యమించిన ఉద్యమకారులను గుర్తించి, వారికి ఇంటి స్థలంతో పాటు ఇతర సౌకర్యాలను కల్పించాలని కోరారు. సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ ఉద్యమకారులకు తాజాగా చేపట్టిన కమిటీల్లో ప్రాధాన్యం కల్పించారని, అదేవిధంగా రాబోయే రోజుల్లో ఉద్యమకారులందరినీ గుర్తించి వారికి సరైన న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఓయూ జేఏసీ ప్రెసిడెంట్ ఎండీ రహీం, బొర్రా సురేష్ , బోరెల్లి సురేష్, మీసాల మహేష్, శ్రీనివాస్, కృష్ణ, శ్రీనివాస్, మక్తల్ మున్సిపల్ వార్డు కౌన్సిలర్ మహేష్, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ గాయత్రి అనిల్, గోలపల్లి నారాయణ, బ్యాగరి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్ల మరమ్మతు కోసం సిపిఎం బైక్ యాత్ర.



మాగనూరు,మే 21 (విజన్ ఆంధ్ర) మాగనూరు మండలంలో ధ్వంసమైన బిటి రహదారులను వెంటనే మరమ్మతు చేయాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 25న చలో కలెక్టరేట్ బైక్ యాత్రను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా నాయకులు పి. ఆంజనేయులు, భరత్ కుమార్ డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలో కరపత్రాన్ని వారు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని 167వ జాతీయ రహదారి నుండి వడ్వా టు నుండి మందపల్లి గ్రామానికి వెళ్లే రహదారి, అదేవిధంగా మాగనూరు మండల కేంద్రము నుండి ఉ జ్జలి గ్రామాశీ వరకు వెళ్లే రహదారి, మాగనూరు నుండి కొత్తపల్లి మీదుగా కునిషి వరకు డబుల్ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలని వారి డిమాండ్ చేశారు. అదేవిధంగా గ్రామాలలో నక్షల్లో ఉన్న బాటలను కూడా రోడ్డులుగా మార్చాలని వారు కోరారు .ఈనెల 25 న కలెక్టరేట్ బైక్ యాత్రను ప్రజలు, ప్రజాతంత్ర వాదులు, ఆయా గ్రామప్రజలు, ప్రయాణికులు, అధిక సంఖ్యలో పాల్గొని ఈ యొక్క బైక్ యాత్రను జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు నరసింహ, వడ్డే రాజు ,వడ్డీ ఆంజనేయులు, సత్యారం రాజు, సురేష్, వెంకటేష్ ,దత్తు, ఎండి ఆరిఫ్ ,సీపీఎం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గంగాపూర్‌లో పిఎసిఎస్ వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభం: రైతుల మోసాలకు చెక్ పెట్టండి - ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి

- ట్రేడర్ల అక్రమ నిల్వలపై డీజీ విజిలెన్స్‌తో విచారణకు ఆదేశం
- షెడ్లలో ట్రేడర్ల ధాన్యం, బయట రైతుల ధాన్యం ఎమ్మెల్యే ఆగ్రహం
- మద్దతు ధర పూర్తిగా అందేలా చూడాలని అధికారులకు స్పష్టీకరణ



జడ్చర్ల, మే 21,(విజన్ ఆంధ్ర)రైతుల సంక్షేమమే తమ ప్రభుత్వ ధ్యేయమని జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి స్పష్టం చేశారు. గురువారం జడ్చర్ల మండలం గంగాపూర్ మార్కెట్ యార్డులో పిఎసిఎస్ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. వడ్ల కొనుగోలు కేంద్రంలోని మౌలిక సదుపాయాలను పరిశీలించిన ఎమ్మెల్యే, రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం కల్పించిన కొనుగోలు కేంద్రాల్లోనే పంటను విక్రయించి మద్దతు ధర పొందాలని రైతులకు పిలుపునిచ్చారు. కొనుగోలు చేసిన 48 గంటల్లోనే ఖాతాల్లో డబ్బులు జమ అయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా మార్కెట్‌లో జరుగుతున్న అక్రమాలపై ఎమ్మెల్యే తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. కొందరు ట్రేడర్లు రైతుల వద్ద నుంచి పచ్చి మొక్కజొన్నను అతి తక్కువ ధరకు కొని, మార్కెట్ షెడ్లలో అక్రమంగా నిల్వ చేసి కృత్రిమ కొరత సృష్టిస్తున్నారని ఆరోపించారు. రెండు రోజుల క్రితం ఆకస్మిక తనిఖీల్లో రైతుల ధాన్యం ఎండకు, వానకు బయట పడి ఉండగా, ట్రేడర్ల ధాన్యం మాత్రం షెడ్లలో భద్రంగా ఉండటాన్ని తానే స్వయంగా గుర్తించానని తెలిపారు. వెంటనే డీజీ విజిలెన్స్ చౌహాన్‌తో ఫోన్‌లో మాట్లాడి సమగ్ర విచారణకు ఆదేశించానని, అక్రమ నిల్వలను గుర్తించి సీజ్ చేయాలని, బయటకు తరలించకుండా చూడాలని స్పష్టం చేశానని ఎమ్మెల్యే వెల్లడించారు. రైతు కష్టాన్ని దోచుకునే వారిని కాంగ్రెస్ ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించదని, కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్, పిఎసిఎస్ చైర్మన్, ఏఎంసీ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, రైతులు, కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు.

# జడ్చర్లలో అభివృద్ధి పరుగు కారుకొండాలో గోదాం, దయపంతులపల్లిలో మహిళా భవనం ప్రారంభం

- రూ.30 లక్షలతో ఫుడ్ గ్రెయిన్స్ స్టోరేజ్ భవనానికి
- దయపంతులపల్లిలో నూతన మహిళా సమైక్య భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి





నవాబ్ పేట, మే 2, (విజన్ ఆంధ్ర):జడ్చర్ల నియోజకవర్గం,నవాబ్ పేట్ మండలంలో గురువారం అభివృద్ధి కార్యక్రమాలు జోరుగా సాగాయి. కారుకొండా గ్రామంలో ఫుడ్ గ్రెయిన్స్ స్టోరేజ్ భవనానికి భూమిపూజ, దయపంతులపల్లి గ్రామంలో నూతన మహిళా సమైక్య భవన ప్రారంభోత్సవాన్ని జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి చేశారు.

**కారుకొండాలో గోదాం భవనానికి భూమిపూజ:**

కారుకొండా గ్రామంలో రూ.30 లక్షల వ్యయంతో నిర్మించనున్న ఫుడ్ గ్రెయిన్స్ స్టోరేజ్ భవనానికి ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతులు పండించిన ధాన్యాన్ని సురక్షితంగా నిల్వ చేసేందుకు ఆధునిక వసతులతో ఈ గోదాం నిర్మిస్తున్నామని తెలిపారు. దళారులకు చౌకగా అమ్ముకోవాల్సిన పరిస్థితి లేకుండా, మద్దతు ధర వచ్చే వరకు పంటను నిల్వ చేసుకునే అవకాశం రైతులకు లభిస్తుందన్నారు. రైతులకు నిల్వ సమస్యలు లేకుండా చేయడమే ప్రభుత్వ లక్ష్యమని, వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని స్పష్టం చేశారు. గ్రామ అభివృద్ధికి అవసరమైన ప్రతి పనిని దశలవారీగా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.

**దయపంతులపల్లిలో మహిళా భవనం ప్రారంభం:**

దయపంతులపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన మహిళా సమైక్య భవనాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. భవనాన్ని పరిశీలించిన ఆయన, మహిళలకు అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉండేలా చూడాలని అధికారులను ఆదేశించారు. మహిళల ఆర్థిక, సామాజిక సాధికారత కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందని తెలిపారు. మహిళా సంఘాలు మరింత బలోపేతం కావడానికి ఈ సమైక్య భవనాలు ఉపయోగపడతాయని చెప్పారు. మహిళలు స్వయం ఉపాధి రంగాల్లో ముందుకు వచ్చి ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు. గ్రామాభివృద్ధి, మహిళా సంక్షేమం కోసం అవసరమైన ప్రతి మౌలిక సదుపాయాన్ని కల్పించేందుకు తాను ఎల్లప్పుడూ కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ రెండు కార్యక్రమాల్లో మండల కాంగ్రెస్ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు, వ్యవసాయ శాఖ అధికారులు, గ్రామాల నాయకులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కల్వర్టును ఢీకొన్న కారు: దంపతులకు తీవ్ర గాయాలు .

చిన్నంబావి, మే 21 :(విజన్ ఆంధ్ర ప్రతినిధి) మండల పరిధిలోని దగడపల్లి గ్రామ సమీపంలో గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో భార్యాభర్తలు తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. రమేష్ బాబు, అనిత దంపతులు వనపర్తి నుంచి తమ స్వగ్రామమైన చుక్కయిపల్లికి కారులో బయలుదేరారు. దగడపల్లి సమీపంలోకి రాగానే కారు అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న కల్వర్టును బలంగా ఢీకొట్టింది.?ఈ ప్రమాదంలో ఇద్దరికీ తీవ్ర గాయాలవడంతో స్థానికులు వెంటనే 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు. సంఘటనా స్థలానికి చేరుకున్న చిన్నంబావి మండల 108 సిబ్బంది ఈఎంటి శ్రీధర్, పైలట్ రాఘవేంద్ర క్షతగాత్రులను చికిత్స నిమిత్తం వనపర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## బాలకేంద్రాలు కళాక్షేత్రాలు

నారాయణపేట మే 21 (విజన్ ఆంధ్ర)కను మరుగవుతున్న కళలకు జీవం పోస్తు సంస్కృతి సాంప్రదాయం కళలను కాపాడుతున్నది బాలకేంద్రాలు అని చిన్నారులు వేసవి సెలవులు వృధా చేయకుండా చదువుతో పాటు తమకు నచ్చిన సాంప్రదాయ కళలను నేర్చుకో వాలని డాక్టర్ సాయి రాజ్ వైకుంట్ అన్నారు. గురు వారం శ్రీ కరుణ మల్టి స్పెషాలిటి హాస్పిటల్ ఆధ్వర్యంలో వివిధ కళాంశాలలో శిక్షణ పొందుతున్న 100మంది చిన్నారులకు నోట్ బుక్స్ పెన్నులు పంపిణి చేశారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ హిమజ హేమలత ఐవి రత్నం విక్రమ్ శెట్టి బాలకేంద్ర సూపరింటెండెంట్ మహి పాల్ రెడ్డి సంగ నర్సింహులు శంకర్ ఏడికే జ్ఞానామృత హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.



1 పేజీ తరువాయి



# లింగాల మండలంలో పర్యటించిన నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్

- ఉపాధి హామీ పనులు పరిశీలన
- ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ
- జనగణన సర్వే ను పరిశీలించిన కలెక్టర్



అచ్చంపేట మే 21( విజన్ ఆంధ్ర) అచ్చంపేట నియోజకవర్గంలోని లింగాల మండలంలో గురువారం నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ పర్యటించారు ఈ సందర్భంగా ఉపాధి హామీ పనులు ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు అదేవిధంగా లింగాల మండలంలో కొనసాగుతున్న జనగణన సర్వేను కలెక్టర్ పరిశీలించారు ఈ సందర్భంగా ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీల వద్దకు వెళ్లి వారితో మాట్లాడారు ఉదయం ఐదున్నర గంటలకు ఉపాధి పనులు ప్రారంభించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు ఉపాధి హామీ పథకం పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు అన్నారు ఉపాధి పనులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేసిన కలెక్టర్ ఉపాధి పథకం కింద చేపడుతున్న ఇది పంపు కంపోనెంటు మెటీరియల్ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ప్రణాళికలో ఉన్న అన్ని అభివృద్ధి పనులను వెంటనే గ్రౌండ్ చేసి నిర్ణీత గడువులో పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులు ఆదేశించారు లింగాల మండలం సురాపూర్ గ్రామంలో ఉపాధి హామీ కూలీలు చేపడుతున్న వ్యవసాయానికి అనుబంధంగా భూమి చదును ల్యాండ్ లెవలింగ్ పనులను కలెక్టర్ పరిశీలించారు గ్రామీణ ప్రాంతా ప్రాంతాలలో కూలీలకు ఉపాధి కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని ఉ పాధి పనులను సమర్ధవంతంగా అమలు చేయడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు ప్రతి గ్రామంలో చేపట్టిన పనులు ఆలస్యం కాకుండా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు కూలీలకు ఎక్కువ రోజులు కల్పించే పనులను ప్రాధాన్యంగా చేపట్టాలని అన్నారు చెరువుల అభివృద్ధి కాలంలో నిర్మాణం గ్రామీణ రహదారుల మరమ్మతులు వర్షపు నీటి నిలువ పనులు పచ్చదనం పెంపు కార్యక్రమాలు వంటి కార్యక్రమాలు చేపట్టాలన్నారు అదేవిధంగా సర్వేలో భాగంగా లింగాల మండల కేంద్రంలో ఇంటింటి సర్వే ను కలెక్టర్ పరిశీలించారు కొనసాగుతుందని జులై ఒకటి నుంచి కొత్తగా పథకం అమల్లోకి రానందని కొత్త పథకం అమలుకు సంబంధించి అవసరమైన కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలన్నారు లింగాల మండల కేంద్రంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించి దానం కొనుగోలులో పారదర్శకత ముఖ్యమని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో నాణ్యత పాటించాలని జిల్లా కలెక్టర్ అన్నారు మొక్కజొన్న వరి కొనుగోలు రైతులకు అందుతున్న సేవలు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పురోగతి గ్రామస్థాయిలో కొనసాగుతున్న జనగన కార్యక్రమాలపై ప్రత్యక్షంగా పరిశీలించి కలెక్టర్ వివరాలను సేకరించి సమీక్ష నిర్వహించి సంబంధిత శాఖల అధికారులకు జిల్లా కలెక్టర్ సందర్భంగా కీలక సూచనలు చేశారు లింగాల మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్ వరి మొక్కజొన్న ధాన్యాల కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేసే విధానం తూకాల ప్రక్రియ ప్రమాణాలు రికార్డుల నిర్వహణ తదితర అంశాల అధికారులను అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

# ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహ ఏర్పాటు పనులను అడ్డుకున్న ఫారెస్ట్ అధికారులు..





వనపర్తి రూరల్ మే 21 (విజన్ ఆంధ్ర ):తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహ ఏర్పాటు పనులను అడ్డుకున్న ఫారెస్ట్ అధికారులు ఆడుకున్నారని కాంగ్రెస్ నాయకులు సతీష్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు.ఎమ్మెల్యే మెగా రెడ్డి ఆదేశాలతో విగ్రహ ఏర్పాటు స్థలానిమున్సిపల్ చైర్మన్ మిడిదొడ్డి మాధవి రమేష్ పరిశీలించారు.వనపర్తి జిల్లా కేంద్రంలోని మర్రికుంట ప్రాంతంలోనీ మెడికల్ కాలేజీ లో రోడ్డులో ఏర్పాటు చేస్తున్నా జయశంకర్ విగ్రహ నిర్మాణ పనులను ఫారెస్ట్ అధికారులు అడ్డుకోవడంతో వనపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మేగారెడ్డికి సమాచారం కాంగ్రెస్ నాయకులు అందించారు.తెలంగాణ కోసం ఎన్నో త్యాగాలు చేసిన జయశంకర్ విగ్రహం వనపర్తి లో ఏర్పాటు చేస్తుంటే ఫారెస్ట్ అధికారులు అడ్డుకోవడం సరికాదనీ నిబంధనలు అడ్డు వస్తే నాపై, ఉద్యమకారుడు లక్కాకుల సతీష్ పై కేసులు పెట్టమని ఎమ్మెల్యే మెగా రెడ్డి అన్నారనీ నాయకులు పేర్కొన్నారు.తెలంగాణ కోసం ఎందరో అమరులైనారు వారి త్యాగ ఫలితాలతోనే నేడు తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయిందని ఆయన ఫారెస్ట్ అధికారులకు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుడు లక్కుకుల సతీష్ 5వ వార్డు కౌన్సిలర్ బాపని పల్లి వెంకటేష్,4వ వార్డు కౌన్సిలర్ శరవంద,30వ వార్డు కౌన్సిలర్ క్రాంతి గౌడ్, మాజీ కౌన్సిలర్ విబుది నారాయణ,జంగిడి రవి యాదవ్ తదితరులు పాల్గొన్నారు

# రైతులకు ఇబ్బందులు రాకుండా.. అధికారులు పరివేక్షణ చేయాలి

## – జిల్లా అదనపు కలెక్టర్ వినోద్ కుమార్



వనపర్తి మే 21 (విజన్ ఆంధ్ర బ్యూరో ):రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ వినోద్ కుమార్ ఆదేశించారు. గురువారం అదనపు కలెక్టర్ (రెవెన్యూ) గోపాల్‌పేట ఐకేపీ కేంద్రం, గోపాల్‌పేట గోదాం, మొక్కజొన్న కొనుగోలు కేంద్రం, ఏదుట్ల గ్రామంలోని లక్ష్మీ వెంకటేశ్వర రైస్ మిల్లును పరిశీలించారు. ఈ సందర్భంగా ధాన్యం కొనుగోలు ప్రక్రియను సమీక్షించిన అదనపు కలెక్టర్, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని సక్రమంగా తూకం వేసి, నాణ్యత ప్రమాణాలను పాటించాలని తెలిపారు.అలాగే రైస్ మిల్లులు మరియు గోదాముల వద్ద అన్‌లోడింగ్ ప్రక్రియను పరిశీలించిన ఆయన, ధాన్యం దిగుమతి ప్రక్రియలో ఆలస్యం జరగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రైతులు ఎక్కువసేపు వేచి ఉండకుండా త్వరితగతిన అన్‌లోడింగ్ నిర్వహించాలని సూచించారు.

ధాన్యం రవాణా, నిల్వ ప్రక్రియలను సమన్వయంతో నిర్వహిస్తూ రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని పేర్కొన్నారు

# కస్తూర్బా బాలికలకు భద్రతా గోడ నవాబ్ పేట్‌లో కాంపౌండ్ వాల్ ప్రారంభించిన ఎమ్మెల్యే



జడ్చర్ల / నవాబ్ పేట్, మే 21, (విజన్ ఆంధ్ర): నవాబ్ పేట్ మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో విద్యార్థినుల భద్రత, పాఠశాల అభివృద్ధి దృష్ట్యా నూతనంగా నిర్మించిన కాంపౌండ్ వాల్ ను గురువారం జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా శిలాఫలకాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలలను అన్ని విధాలుగా అభివృద్ధి చేయడం, మౌలిక వసతులు కల్పించడం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. విద్యార్థినులకు నాణ్యమైన విద్యతో పాటు సురక్షితమైన వాతావరణం కల్పించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని అన్నారు. కస్తూర్బా పాఠశాలలో కాంపౌండ్ వాల్ నిర్మాణంతో విద్యార్థినులకు మరింత భద్రత కలుగుతుందని, తల్లిదండ్రుల్లో ధైర్యం పెరుగుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద విద్యార్థుల భవిష్యత్తుకు భరోసా ఇవ్వడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని, ఇందుకోసం అవసరమైన ప్రతి సదుపాయాన్ని దశలవారీగా సమకూరుస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజాప్రతినిధులు, విద్యాశాఖ అధికారులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థినులు, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు,స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇసుక టిప్పర్ పట్టివేత,కేసు నమోదు



గట్టు మే 2( విజన్ ఆంధ్ర)జోగులాంబ గద్వాల జిల్లా గట్టు మండల పోలీస్ స్టేషన్ పరిధిలో అనుమతి లేకుండా కర్ణాటక నుండి అక్రమంగా ఇసుకను తెలంగాణలోకి తరలిస్తున్న టిప్పర్ను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు,గట్టు ఎస్సై శేఖర్ గౌడ్ తెలిపారు. నమ్మదగిన సమాచారం అందడంతో శుక్రవారం తెల్లవారుజామున మాచర్ల సమీపంలో కర్ణాటక నుండి వస్తున్న టిప్పర్ (ఏపి 07 టిడి 4677)తనిఖీ చేయగా ఎలాంటి అనుమతులు లేకపోవడంతో టిప్పర్ను స్వాధీనం చేసుకొని పోలీస్ స్టేషన్కు తరలించడం జరిగింది . ఈ సంఘటన సంబంధించి డ్రైవర్ కాపు రాజు తో పాటు ఓనర్ పై కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని ఎస్సై తెలిపారూ

# ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాసరెడ్డికి ఘన సన్మానం



కల్వకుర్తి, మే 22 (విజన్ ఆంధ్ర):తెలంగాణ రాష్ట్ర ఆహార కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాసరెడ్డి జన్మదినం సందర్భంగా ఆయనను శాలువాతో ఘనంగా సత్కరించారు.వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షుడు జూలూరు రమేష్ బాబు ఆధ్వర్యంలో నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొని గోలి శ్రీనివాసరెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా సేవలో ఆయన మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మాజీ మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడు కొండూరు గోవర్ధన్, చిగుళ్లపల్లి శ్రీధర్, అప్పయిపల్లి శ్రీనివాస్, పోలా సురేందర్, విజయ్ గౌడు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర అభివృద్ధి సామాజిక న్యాయం టిఆర్ఎస్ తోసాధ్యం.

- జెండా ఆవిష్కరణలు వేడుకగా జరుపుకుందాం.
- టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు గవినోళ్ల శ్రీనివాస్.



సమావేశంలో మాట్లాడుతున్న బి ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షులు గవినోళ్ల శ్రీనివాస్

నారాయణపేట ప్రతినిధి, మే 21 (విజన్ ఆంధ్ర) రాష్ట్ర అభివృద్ధి సామాజిక న్యాయం టిఆర్ఎస్ పార్టీ తోనే సాధ్యమని నారాయణపేట జిల్లా అధ్యక్షులు గవినోళ్ల శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు చంద్రు ముదిరాజ్ అన్నారు. గురువారం నారాయణపేటలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు.జిల్లా కేంద్రంలో ఈ నెల 26వ తేదీన ఉదయం 10 గంటలకు నిర్వహించనున్న టిఆర్ఎస్ పార్టీ జెండా ఆవిష్కరణ మహోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనిపిలుపునిచ్చారు. తెలంగాణ రక్షణ సేన పార్టీకి జిల్లాలో అన్ని వర్గాల ప్రజల నుండి విశేష ఆదరణ లభిస్తోందన్నారు. మహిళలు, యువత, రైతులు, నిరుద్యోగులు, ఉ ద్యమకారులు పెద్ద ఎత్తున పార్టీ లో చేరుతున్నారని తెలిపారు. జిల్లాలోని 28 గ్రామాల్లో పార్టీ కమిటీలు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.ఈ నెల 20వ తేదీ నుండి వచ్చే నెల 20వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా గ్రామాలు, మండల కేంద్రాలు నాలుగు మున్సిపాలిటీల్లో జెండా ఆవిష్కరణ పండుగ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు.పార్టీ అధికారం లోకి వస్తే ప్రతి విద్యార్థికి ఉచిత విద్య, ప్రతి పేద కుటుంబానికి ఉచిత వైద్యం అందిస్తామని తెలిపారు. సామాజిక న్యాయం, రైతు సంక్షేమం కోసం ప్రత్యేక కార్యక్రమాలు అమలు చేస్తామని, యువతకు నాలుగు లక్షల ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని అన్నారు స్వయం ఉపాధి కోసం బ్యాంకులతో సంబంధం లేకుండా ప్రభుత్వమే రూ.20 కోట్ల వరకు రుణ సహాయం అందించే విధానాన్ని తీసుకువస్తామని పేర్కొన్నారు.నారాయణపేట పట్టణప్రభుత్వ ఆసుపత్రి లేనందున ప్రజలు చాలా యిబ్బంది పడుతున్నరాని వెంటనే ఆసుపత్రి నిర్మాణం చెయ్యాలని కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసాను కేవలం రెండు ఎకరాలకు మాత్రమే పరిమితం చేయడం రైతులకు అన్యాయం అని విమర్శించారు. మిగిలిన ఎకరాలకు కూడా రైతు భరోసా నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ధర్నా చౌక్ వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించి, అనంతరం కలెక్టర్ కార్యాలయానికి ర్యాలీగా వెళ్లి వినతిపత్రం అందజేయనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమం లో కొడంగల్ నియోజకవర్గం టిఆర్ఎస్ ఇంచార్జి నీలి జనార్దన్, కొత్త పల్లి మండలం అధ్యక్షులు శివ శంకర్, ఖాజీపూర్ వెంకటప్ప ఆశన్ పల్లి నారాయణ రెడ్డి విట్ల పూర్ భీంశప్ప తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 24న ఉచిత రేడియాలాజీ అల్ట్రా సౌండ్ స్కానింగ్ హెల్త్ క్యాంప్




నారాయణపేట మే 21 (విజన్ ఆంధ్ర) లయన్స్ క్లబ్ అఫ్ నారాయణ పేట్ వారి ఆధ్వర్యంలో ఈనెల 24వ తేది ఆదివారం ఉ దయం 10గంటలనుండి సాయంత్రం 5గంటలవరకు పాత గంజ్ లొ గల యశోద హాస్పిటల్ లొ ప్రఖ్యత రెడీ యాలాజిస్ట్ డాక్టర్ రవీందర్ లకావత్ పర్యవేక్షణలో ఉచిత మెగా రెడి యాలాజీ అల్ట్రా సౌండ్ స్కానింగ్ హెల్త్ క్యాంప్ నిర్వహిస్తున్నట్లు లయన్స్ క్లబ్ పాస్ట్ గవర్నర్ హరి నారాయణ్ బట్టడ్ తెలిపారు అంతకు ముందు తన స్వగృహంలొ హెల్త్ శిభీరానికి సంబందించిన కరపత్రం ఆవిష్కరించారు అనంతరం అయన మాట్లాడుతు గర్భిణీ స్త్రీల స్కాన్ అబ్డ మిన్ స్కాన్ తోపాటు అవసర మైన స్కానింగ్ లతోపాటు థైరాయిడ్ స్కాన్ ఈసిజీ రక్త పరీక్షలు ఎక్స్ రె ఉచితంగా చేయనున్నట్లు తెలిపారు ఈహేల్త్ శిభీరాన్ని జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు సరిత బట్టడ్ కార్యదర్శి సాయినాథ్ జనార్ధన్ బాలాజీ కాంబ్లె డాక్టర్ రవీందర్ లాకావత్ కృష్ణ మూర్తి సురేందర్ తదితరులు పాల్గొన్నారు

# ఆరోగ్య చైతన్యంతో విజయవంతమైన సైకిల్ ర్యాలీ



సైకిల్ ర్యాలీ నిర్వహిస్తున్న పతాంజలి యోగ సభ్యులు

నారాయణపేట మే 21( విజన్ ఆంధ్ర) పతంజలి యోగ సమితి వారి ఆధ్వర్యంలో పట్టణంలో గురువారం నిర్వహించిన సైకిల్ ర్యాలి విజయవంతంగా ముగిసింది. “పెట్రోల్ వినియోగాన్ని తగ్గిద్దాం -- సైకిల్ వాడకాన్ని ప్రోత్సహిద్దాం” అనే నినాదంతో నిర్వహించిన ఈ ర్యాలీలో యువత, విద్యార్థులు, ఆరోగ్యాభిలాషులు ఉత్సాహంగా పాల్గొన్నారు. సిటిజన్స్ క్లబ్ యోగా సెంటర్ నుండి ప్రారంభమైన ర్యాలీ పట్టణంలోని ప్రధాన వీధుల మీదుగా కొనసాగింది. కార్యక్రమంలో యోగ శిక్షకులు సురేష్ మాట్లాడుతూ సైకిల్ వినియోగం వల్ల ఆరోగ్య పరిరక్షణతో పాటు పర్యావరణ పరిరక్షణకు కూడా తోడ్పాటు అందుతుందని, ప్రజల్లో ఆరోగ్య చైతన్యం పెంపొందించడం, కాలుష్య నియంత్రణపై అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పతంజలిగా సమితి సభ్యులు రాజు లాహోటి, యశ్వంత్ లాండ్గే, అశోక్, వెంకటేష్ ,బాలప్ప, బల్వీర్, రాజు తదితరులు పాల్గొన్నారు

# దేవాలయ స్థలం ఆక్రమణపై సర్పంచ్ కార్యదర్శికి వినతి..



అధికారులకు వినతిపత్రం సమర్పిస్తున్న నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు.

ఊట్కూర్, మే 21 ( విజన్ ఆంధ్ర) నారాయణపేట జిల్లా ఊట్కూర్ మండల కేంద్రంలోని రుద్రనగర్ వీధిలో ప్రధాన రహదారి పక్కన ఉన్న ఓ పాత భవనంలో ఇటీవల ప్రైవేట్ పాఠశాల ప్రారంభానికి ఏర్పాట్లు చేపడుతున్న నేపథ్యంలో భూ ఆక్రమణ అడ్డుకోవాలని ఊట్కూర్ సర్పంచ్ ఎం. రేణుక భరత్, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావుకు నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు గురువారంవినతిపత్రంసమర్పించారు. భవనం నిర్ణీత హద్దులను అతిక్రమించి ఆట స్థలం కోసం క్రీడా సామాగ్రి ఏర్పాటు చేస్తున్నారని పేర్కొన్నారు. ఆక్రమిత స్థలం సమీపంలోని స్వామివారి దేవాలయ పరిధిలోకి వస్తుందని తెలిపారు. దేవాలయానికి సంబంధించిన స్థలాన్ని ఆక్రమించి ఏర్పాటు చేసిన క్రీడా సామాగ్రిని వెంటనే తొలగించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. గ్రామంలో ప్రభుత్వ, దేవాలయ స్థలాలను కాపాడాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ నాయి బ్రాహ్మణ సేవా సంఘం నాయకులు తారాకృష్ణ, పవన్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# బ్యాంకుల వద్ద జాగ్రత్తలు పాటించాలి:




మరికల్ మే 21 (విజన్ ఆంధ్ర)బ్యాంకులకు వచ్చే ప్రజలు, బ్యాంకు అధికారులు, సిబ్బంది భద్రత విషయంలో తగిన జాగ్రత్తలు పాటిస్తూ అప్రమత్తంగా ఉండాలని గురువారం మరికల్ సీఐ భగవంత్ రెడ్డి సూచించారు. మరికల్ సీఐ భగవంత్ రెడ్డి, ఎస్ఐ రాములు మరికల్ పట్టణంలోని బ్యాంకులను సందర్శించి భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు.ఈ సందర్భంగా బ్యాంకుల పరిసర ప్రాంతాల్లో నాణ్యమైన సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి అవి నిరంతరం పనిచేసేలా చూడాలని తెలిపారు. బ్యాంకులకు నగదు లావాదేవీల కోసం వచ్చే ఖాతాదారులు అపరిచితుల మాటలు నమ్మవద్దని, డబ్బు లెక్కించే సమయంలో జాగ్రత్తలు పాటించాలని తెలిపారు.ఈ సందర్భంగా సీఐ భగవంత్ రెడ్డి మాట్లాడుతూ బ్యాంకుల వద్ద నిత్యం రద్దీ ఎక్కువగా ఉండటంతో దొంగతనాలు, మోసాలు జరిగే అవకాశాలు ఉంటాయని, అందువల్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. బ్యాంకులో నగదు డ్రా చేసిన తర్వాత డబ్బును బహిరంగంగా చూపించకుండా జాగ్రత్తగా తీసుకెళ్లాలని తెలిపారు. అపరిచిత వ్యక్తులు సహాయం పేరుతో దగ్గరకు వచ్చినప్పుడు అప్రమత్తంగా ఉండాలని, ఏవైనా అనుమానాస్పద వ్యక్తులు కనిపించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.అలాగే ఏటీఎం కేంద్రాల వద్ద రాత్రి సమయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, ఏటీఎం పిన్ నంబర్‌ను ఇతరులతో పంచుకోవద్దని తెలిపారు. బ్యాంకు సిబ్బంది కూడా భద్రతా ప్రమాణాలను పాటిస్తూ ప్రతి లావాదేవీపై నిఘా ఉంచాలని సూచించారు.జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో బ్యాంకులు, ఏటీఎం కేంద్రాల వద్ద తరచూ తనిఖీలు నిర్వహిస్తూ ప్రజల భద్రతకు ప్రాధాన్యత ఇస్తున్నామని సీఐ పేర్కొన్నారు.

విజన్ ఆంధ్ర



## రైతుల ధాన్యం వేగవంతంగా కొనుగోలు చేసి గోదాములకు తరలించాలి

బిజెపి మండల అధ్యక్షులు గోపాలకృష్ణ



అయిజ మే 21( విజన్ ఆంధ్ర)జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మండల కేంద్రంలో రైతుల మొక్కజొన్న, వరి ధాన్యమును వెంటనే కొనుగోలు చేసి గోదాములకు తరలించాలని బిజెపి మండలం అధ్యక్షుడు గోపాలకృష్ణ ఆధ్వర్యంలో బిజెపి శ్రేణులు తహసిల్దార్ ఎన్ జ్యోతి కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గోపాలకృష్ణ మాట్లాడుతూరాష్ట్ర బిజెపి పార్టీ అధ్యక్షులు రామచంద్రరావు పిలుపుమేరకు మండల తాసిల్దార్ కార్యాలయంలో వినతి పత్రం ఇవ్వడం జరిగిందని తెలిపారు.మొక్కజొన్న, వరి కొనుగోలు కేంద్రాలలో ఉన్న ధాన్యమును వెంటనే ఖరీదు చేసి గోదాములకు తరలించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. గత 50 రోజుల నుండి కష్టపడి ధాన్యమును అమ్ముకోవడానికి వచ్చిన రైతుల నుంచి ఈ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం కొనుగోలు చేయకుండా గోనె సంచులు ఇవ్వకుండా, కొనుగోలు చేసినప్పటికీ 20 రోజులకు పైగా లారీలు లేవని కొనుగోలు సెంటర్లలోని ఉంచడం బాధాకరమని అన్నారు.
అకాల వర్షాలకు ధాన్యం తడిసి ముద్దయి పూర్తిగా దెబ్బతింటున్నదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. బిజెపి పార్టీ తరపున రైతుల ధాన్యాలు వెంటనే కరీదు చేసి గోదాములకు తరలించి డబ్బులు చెల్లించాలని,లేని పక్షంలో భవిష్యత్తులో బిజెపి పార్టీ ఆధ్వర్యంలో రైతుల పక్షాన పెద్ద ఎత్తున ధర్నాలు చేయడం జరుగుతున్నదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు భీమ్సేన్ రావు, మండల ప్రధాన కార్యదర్శి మహేష్, సిందనూర్ గోపాల్ ,పట్టణ ఉపాధ్యక్షులు లక్ష్మణ్ గౌడ్, రైతులు ,తదితరులు పాల్గొన్నారు.

## భూసార పరీక్షల ఆధారంగా ఎరువుల వినియోగం ఉండాలి

– మండల వ్యవసాయ అధికారి రాజవర్ధన్ రెడ్డి



కటి దొడ్డి మే 21(విజన్ ఆంధ్ర)భూసార పరీక్షల ఆధారంగానే రైతులు తమ పొలాల్లో ఎరువులు వినియోగించాలని మండల వ్యవసాయ అధికారి రాజవర్ధన్ రెడ్డి సూచించారు. జోగులాంబ గద్వాల జిల్లా కేటి దొడ్డి మండలం నందిన్నె గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నార్మ్, ఐఎఫ్ఎఫ్సీవో సంస్థల సహకారంతో రైతు అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రైతులకు సమతుల్య ఎరువుల వినియోగం, నేల పరీక్షల ప్రాముఖ్యత, నేల పరీక్ష ప్రదర్శన, బయో ఫెర్టిలైజర్ల వినియోగం, నానో ఎరువులపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా నార్మ్ శాస్త్రవేత్తలు డాక్టర్ వెంకట కుమార్, డాక్టర్ సురేష్ కుమార్, డాక్టర్ మురళీ కృష్ణ రైతులకు శాస్త్రీయ పద్ధతుల్లో ఎరువుల వినియోగంపై వివరించారు. ఐఎఫ్ఎఫ్ సిఓ మేనేజర్ రాజు నానో ఎరువుల ప్రయోజనాలను వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి వెంకటేష్, ఉప సర్పంచ్ తాయ్ రెడ్డి, రైతులు, అధికారులు పాల్గొన్నారు.

## క్రీడాలకు పుట్టిల్లు వనపర్తి జిల్లా

1 పేజీ తరువాయి

కలెక్టర్ ఆదర్శ్ సురభి తో కలిసి ప్రారంభోత్సవం చేశారు. జిల్లా కలెక్టర్ ప్రత్యేక నిధులు 10 లక్షలతో ఏర్పాటు చేసిన ఫ్లడ్ లైట్లను ముఖ్య అతిథులు స్విచ్ ఆన్ చేసి ప్రారంభించారు. అనంతరం ఇదే మైదానంలో రూ.10 లక్షల ఎమ్మెల్యే నిధులతో నిర్మించనున్న నూతన డ్రెస్సింగ్ రూమ్, జిమ్, టాయిలెట్స్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిలెల్ల చిన్నారెడ్డి మాట్లాడుతూ "పెబ్బేరు అంటేనే ఫుట్‌బాల్" కేరాఫ్ అడ్రస్ అని అన్నారు. ఫుట్‌బాల్ అభివృద్ధికి కే ఎల్ ఆర్ స్పోర్ట్స్ క్లబ్ నిర్వాహకులు కృష్ణ కుమార్ రెడ్డి విశేష కృషి చేశారని కొనియాడారు. తాను ఎమ్మెల్యే గా ఉన్న సమయంలో ఇరిగేషన్ శాఖ అధికారులతో రాష్ట్ర స్థాయిలో మాట్లాడి మైదానాన్ని ఫుట్‌బాల్ కోసం వినియోగించేలా మార్పిడికి కృషి చేసినట్లు తెలిపారు. ఇప్పటికే తాను ఎమ్మెల్యే గా ఉన్నప్పుడే వనపర్తి కి హాకీ అకాడమీ తీసుకువచ్చామని, ఫుట్‌బాల్ అకాడమీ కూడా ఏర్పాటు చేయాలని శివసేన రెడ్డికి సూచించారు. మన దేశంలో క్రికెట్‌కు మంచి ఆదరణ ఉందని, అలాగే ఫుట్‌బాల్‌లో కూడా మెస్సీ వంటి ఆటగాళ్ల స్థాయికి ఎదగాలని కోరారు. క్రీడలతో పాటు చదువుపై కూడా దృష్టి పెట్టాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన స్థానిక శాసన సభ్యులు తూడి మేఘారెడ్డి మాట్లాడుతూ సీఎం కప్‌లో వనపర్తి ఫుట్‌బాల్ క్రీడాకారులు రాష్ట్ర స్థాయికి వెళ్లాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇస్తోందని, రూ.640 కోట్లు క్రీడల కోసం బడ్జెట్‌లో కేటాయించిందన్నారు. అంతర్జాతీయ స్థాయికి క్రీడాకారులను తీసుకెళ్లే బాధ్యత తమదైతే, బాగా ఆడే బాధ్యత క్రీడాకారులదని పేర్కొన్నారు. పులిలా లక్ష్యాన్ని సాధించే దిశగా ముందుకు సాగాలని సూచించారు. అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పిస్తామని, ఉన్నత స్థాయికి చేరుకోవాల్సిన బాధ్యత యువతదేనని అన్నారు. క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ శివసేన రెడ్డి మాట్లాడుతూ ఫుట్‌బాల్ అకాడమీ తీసుకురావడం తన బాధ్యత అని తెలిపారు. వనపర్తి నుంచి ఒకరైనా మెస్సీ స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. కష్టాలను అధిగమించిన వారే ఉన్నత స్థాయికి చేరుకుంటారని, ఆత్మవిశ్వాసం, సెల్ఫ్ కాన్ఫిడెన్స్ ఉంటే ఏదైనా సాధించవచ్చని పేర్కొన్నారు. పారా ఒలింపిక్స్‌లో దీప్తి జీవంజి దేశానికి గర్వకారణంగా నిలిచిందని, సీఎం కప్ క్రీడల ద్వారా దేశంలో క్రీడాకారులను ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. దేశం తరపున ఫుట్‌బాల్ ఆడే క్రీడాకారుడు ఇక్కడి నుంచే రావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ క్రీడాకారులు మైదానాన్ని, సౌకర్యాలు సద్వినియోగం చేసుకొని క్రీడాస్ఫూర్తిని కొనసాగించాలని సూచించారు. ఫుట్‌బాల్‌లో కొత్త శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.
వనపర్తి, గోపాల్‌పేట, పెబ్బేరు, ఆత్మకూరు జట్లు ఫుట్‌బాల్ టోర్నమెంట్‌లో పాల్గొన్నాయి. తొలుత వనపర్తి, పెబ్బేరు జట్ల మధ్య మ్యాచును ముఖ్య అతిథులు ప్రారంభించారు. ఎమ్మెల్యే మేఘా రెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి కూడా మైదానంలో ఆడి క్రీడాకారులను ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా యువతకు క్రికెట్ కిట్లను పంపిణీ చేశారు.
కార్యక్రమంలో పెబ్బేరు ఫుట్బాల్ క్లబ్ అధ్యక్షుడు కృష్ణ కుమార్ రెడ్డి, పెబ్బేరు మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, వైస్ చైర్‌పర్సన్ సుమిత్ర, మార్కెట్ యార్డ్ చైర్‌పర్సన్ ప్రమోదిని, జిల్లా యువజన మరియు క్రీడల అధికారి సుధీర్ రెడ్డి, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ విజయ్ మోహన్ రెడ్డి, సురేందర్, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు, క్రీడాకారులు, యువత మరియు స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆసరా పింఛన్లకు అర్హులు వెంటనే దరఖాస్తు చేసుకోవాలి



కల్వకుర్తి, మే 22 (విజన్ ఆంధ్ర):తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న ఆసరా పింఛన్ల కోసం అర్హులైన వారు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని కల్వకుర్తి మున్సిపాలిటీ 18వ వార్డు కౌన్సిలర్ నాజియా మక్బూల్ కోరారు.మున్సిపాలిటీ పరిధిలోని 18వ వార్డుకు చెందిన అర్హులైన వృద్ధులు, వితంతువులు, వికలాంగులు తమ ఆధార్ కార్డు, రేషన్ కార్డు, సంబంధిత ధ్రువపత్రాలతో ఈ నెల 30వ తేదీ లోపు మున్సిపాలిటీ కార్యాలయంలో నేరుగా దరఖాస్తు చేసుకోవాలని గురువారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు.మరింత సమాచారం కోసం 9000022244 నంబర్‌ను సంప్రదించాలని కౌన్సిలర్ నాజియా మక్బూల్ సూచించారు.

## నూతన కో ఆప్షన్ సభ్యులకు సన్మానం



కొత్తకోట మే 21 (విజన్ ఆంధ్ర) కొత్తకోట: కొత్తకోట మున్సిపాలిటీ నూతన కో ఆప్షన్ సభ్యులుగా ఎన్నికైన నలుగురిని కొత్తకోట కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులు శాలువాతో ఘనంగా సన్మానించారు పట్టణ అభివృద్ధి కొరకు పాలకమండలి సభ్యులతో కలిసి అభివృద్ధికి సంబంధించి సలహాలు సూచనలు ఇవ్వడంతో పాటు అభివృద్ధిలో భాగస్వాములు కావాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ పి అరుణ, బాయ్స్ డాక్టర్ పి జె. బాబు సంద వెంకటేష్, రాచాల వెంకటేష్, బాదం వెంకటేష్, శంకర్ యాదవ్, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఉరుములతో కూడిన వర్షం.. అన్నదాతల్లో టెన్షన్!

చిన్నంబావి, మే 21 : (విజన్ ఆంధ్ర ప్రతినిధి)వనపర్తి జిల్లా చిన్నంబావి మండల పరిధిలో గురువారం రాత్రి వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. బలమైన ఉరుములు, ఈదురుగాలులతో కూడిన వర్షం కురిసింది. గత కొన్ని రోజులుగా ఎండ తీవ్రత, ఉక్కపోతతో ఇబ్బందులు పడుతున్న సాధారణ ప్రజలకు ఈ వర్షం ఊరటనిచ్చింది.
-పీఎస్ వద్ద ధాన్యం కుప్పలు ..మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ పక్కన, ఎదురుగా ఉన్న కాలనీ ఖాళీ స్థలాలలో రైతులు వరి ధాన్యం, మొక్కజొన్నలను ఆరబోసుకున్నారు. అకస్మాత్తుగా వర్షం కురవడంతో రైతులు అప్రమత్తమై తమ ధాన్యం కుప్పలపై, బస్తాలపై తార్పాలిన్లు కప్పి జాగ్రత్తలు తీసుకున్నారు. అయితే వర్షం కారణంగా కొన్నిచోట్ల ధాన్యం కొంతమేర తడిసింది. ఇక్కడ కొన్నిచోట్ల వరి ధాన్యం కాంటాలు కావాల్సి ఉండగా, మొక్కజొన్నలు ఇప్పటికే కాంటాలు పూర్తయి తరలింపునకు సిద్ధంగా ఉన్నాయి.
త్వరగా తరలించాలని విజ్ఞప్తి ..ధాన్యం కళ్ళాల వద్దే ఉండటంతో ఎక్కడ తమ శ్రమ వర్షార్పణం అవుతుందోనని రైతులు ఆందోళన చెందుతున్నారు. కాంటాలు కావాల్సిన వరి ధాన్యాన్ని త్వరగా కొనుగోలు చేయాలని, అలాగే కాంటాలైన మొక్కజొన్న బస్తాలను త్వరితగతిన మిల్లులకు తరలించి తమను ఆదుకోవాలని మండల రైతాంగం అధికారులను కోరుతోంది.

## జర్నలిస్టుల అక్రిడేషన్ గుర్తింపునకు ఇంటర్ విద్యార్హతపై వెనక్కి తగ్గిన ప్రభుత్వం

వనపర్తి మే 21 (విజన్ ఆంధ్ర బ్యూరో )తెలంగాణలో జర్నలిస్టుగా పనిచేయాలంటే ఎంత అనుభవం ఉన్న ఇంటర్ పాస్ తప్పనిసరి చేసింది. దీంతో రాష్ట్రంలో సగం మంది జర్నలిస్టులు కూడా ఇంటర్ పాస్ అర్హత లేకపోవడంతో జర్నలిస్టు సంఘాల ఒత్తిడి మేరకు ఇంటర్ పాస్ కాకున్న జర్నలిస్టుగా రెండేళ్లు అనుభవం ఉన్నవారికి అక్రిడేషన్ కార్డు మంజూరు కి అవకాశం కల్పించింది.



# ఘనంగా మాజీ ప్రధాని భారతరత్న రాజీవ్ గాంధీ 35 వ వర్ధంతి



**అమరచింత మే 21 ( విజన్ ఆంధ్ర ):** అమరచింత మండలం కేంద్రంలోని రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలతో నివాళులు అర్పించి రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా చేసిన సేవలను,త్యాగాలను గుర్తుచేసి భారత సమాచార విప్లవ పితామహుడు, ఆధునిక భారత నిర్మాణంలో రాజీవ్ గాంధీ చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు .ఈ కార్యక్రమంలో అమరచింత కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కేజీ మహేందర్ రెడ్డి గారు. వనపర్తి జిల్లా కార్యదర్శి రమేష్ ముదిరాజ్ గారు. మార్కెట్ డైరెక్టర్లు శ్యామ్ కుమార్ గారు. కమలాకర్ గౌడ్ గారు. కిసాన్ సెల్ అధ్యక్షుడు లక్ష్మీకాంత్ రెడ్డి గారు. ఎస్టీ సెల్ అధ్యక్షుడు హనుమంతు నాయక్ గారు. జింక రవి యాదవ్ గారు. శ్రీధర్ గారు. అశోక్ గౌడ్ గారు. వీరేష్ గౌడ్ గారు. శ్రీరామ్ నరేష్ యాదవ్ గారు. చిన్న గారు. రీకో గారు. సుధాకర్ గారు. రాజుగారు. చరణ్ గారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



**అచ్చంపేట మే 21 (విజన్ ఆంధ్ర)** మాజీ భారత ప్రధానమంత్రి స్వర్గీయ రాజీవ్ గాంధీ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు గురువారం రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా అచ్చంపేట పట్టణంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాజీవ్ గాంధీ భారత ప్రధానమంత్రిగా దేశానికి ఎన్నో సేవలు అందించారని యువత కోసం ఆధునిక భారత నిర్మాణంలో ఆయన కీలక పాత్ర పోషించారని అన్నారు .కార్యక్రమంలో గ్రంధాలయ చైర్మన్ రాజేందర్ మాజీ ఎంపీపీ రామనాథం మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత మల్లేష్ పట్టణ అధ్యక్షులు ఖాదర్ మహబూబ్ అలీ రఘురాం ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు నాయకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు



**అయిజ మే 21(విజన్ ఆంధ్ర)** జోగుళాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం అయిజ పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో అయిజ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జయన్న ఆధ్వర్యంలో ఘనంగా స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ సంకాపురం రాముడు పాల్గొన్ని స్వర్గీయ రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



**గోపాల్ పేట మే 21 (విజన్ ఆంధ్ర ) :**మండల కేంద్రంలోని మాజీ ప్రధాన మంత్రి రాజీవ్ గాంధీ 35 వ వర్ధంతి సందర్భంగా విగ్రహానికి గోపాల్ పేట ఉమ్మడి మండల మార్కెట్ యార్డ్ ఉ పాధ్యక్షుడు మంద సత్య శీల రెడ్డి,వనపర్తి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు కొంకి వెంకటేష్, వనపర్తి జిల్లా జనరల్ సెక్రెటరీ శివన్న,ధీరమల్లు యాదవ్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పూలమాల నివాళులు అర్పించారు.కార్యక్రమంలో పి. సుధాకర్ రావు, గోపాల్ పేట్ మార్కెట్ యార్డు డైరెక్టర్ యం.డి బాలపీరు జిల్లా యూత్ కాంగ్రెస్ ఆర్టిఐ చైర్మెన్ కొంకి రమేష్,తాడిపర్తి గ్రామ సర్పంచ్ లోకా రెడ్డి, మాజీ ఎంపిటిసి మేస్త్రి బాలయ్య,పీర్య నాయక్, కొంకలి కృష్ణయ్య, శ్రీనివాస్ చారి, అబ్దుల్లా, యాదగిరి,కొంకాలి శ్రీశైలం, వడ్డేమాన్ శివ, రాజా వర్ధన్ గౌడ్, బత్తుల శ్రీశైలం, గోపాల్పేట్ మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ ప్రవీణ్ కుమార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



**జడ్చర్ల, మే 21,(విజన్ ఆంధ్ర)**మాజీ ప్రధాని భారతరత్న రాజీవ్ గాంధీ వర్ధంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్, పిఏసిఎస్ చైర్మన్, ఏఎంసీ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, రైతులు, కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు





**వనపర్తి రూరల్ మే 21 (విజన్ ఆంధ్ర ) :**రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా వనపర్తి జిల్లా కేంద్రం లోని రాజీవ్ చౌక్ లో ఆయన విగ్రహానికి వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి, వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివసేన రెడ్డి, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు పూలమాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం ప్రభుత్వం హాస్పిటల్ లో రోగులకు పండ్లు, పంపిణి చేశారు.ఎమ్మెల్యే మేఘారెడ్డి, జిల్లా అధ్యక్షులు శివసేన రెడ్డి మాట్లాడుతూ రాజీవ్ గాంధీ ఆశయా సాధన కోసం నిరంతరం పనిచేస్తామని స్పష్టం చేశారు.



**పెబ్బేరు, మే 21 (విజన్ ఆంధ్ర ) :** భారత మాజీ ప్రధాని, భారతరత్న శ్రీ రాజీవ్ గాంధీ గారి 35వ వర్ధంతిని పురస్కరించుకొని పెబ్బేరు మున్సిపాలిటీ పరిధిలో గురువారం ఘనంగా నివాళులు అర్పించారు. పట్టణంలోని ప్రధాన కూడలిలో రాజీవ్ గాంధీ చిత్రపటానికి స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు.ఈ కార్యక్రమంలో పెబ్బేరు మార్కెట్ యార్డ్ , డైరెక్టర్స్,మున్సిపల్ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ మండలాం నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, సీనియర్ నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



**కల్వకుర్తి, మే 21 (విజన్ ఆంధ్ర):**భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీఖ వర్ధంతి సందర్భంగా కల్వకుర్తిలోని శాసన సభ్యుల శిబిర కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో కల్వకుర్తి మాజీ సర్పంచ్ పసుల సుదర్శన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మిర్యాల శ్రీనివాస్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు పుస్తకాల రాహుల్, జిల్లా కార్యదర్శి ఖలీల్, కౌన్సిలర్లు రాజేష్ కుమార్, కోడెల గణేష్ యాదవ్, మాజీ ఉప మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడు ఆంజనేయులు, మాజీ సర్పంచ్ దామోదర్ గౌడ్, నాయకులు సోఫి, నాని యాదవ్, ఆరిఫ్, అజీమ్, దున్న భాస్కర్, పడకంటి వెంకటేష్, దున్న సురేష్, మహేష్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.



**కొత్తకోట మే 21 (విజన్ ఆంధ్ర):** కొత్తకోట: మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ ఆశయాలను కొనసాగిస్తామని కొత్తకోట మున్సిపల్ చైర్పర్సన్ పి అరుణ అన్నారు. గురువారం రాజీవ్ గాంధీ 35వ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి ఎన్ జే బోయెజ్ ఆధ్వర్యంలో కొత్తకోట పట్టణ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో డాక్టర్ పి జె బాబు, పెంటన్న యాదవ్, సంద వెంకటేష్, సుభాష్, నరేందర్ సాగర్, రాచాల వెంకటేష్, హరీష్ సాగర్, తదితరులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాల నిర్మూలనకు పోలీస్ జాగిలంతో ప్రత్యేక తనిఖీలు

– మద్దూర్ ఎస్సై శ్రీనివాసులు



జాగిలాలతో తనిఖీలు చేస్తున్న పోలీసులు

నారాయణపేట మే 21 (విజన్ ఆంధ్ర) మత్తు పదార్థాల నిర్మూలనకు చేపడుతున్న ప్రత్యేక చర్యల్లో భాగంగా ఈ రోజు మద్దూరు మండల కేంద్రంలో గురువారం ఈగల్ ఫోర్స్ టీంతో ప్రత్యేక శిక్షణ పొందిన నార్కోటిక్స్ స్నైపర్ పోలీసు జాగిలంతో ఆకస్మిక తనిఖీలు నిర్వహించినట్లు మద్దూర్ ఎస్సై శ్రీనివాసులు తెలిపారు. ఈ సందర్భంగా బస్ స్టాండ్ పాన్ షాపులు తదితర ప్రదేశాల్లో విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. మత్తు పదార్థాల రవాణా, నిల్వ, విక్రయాలు మరియు వినియోగాన్ని పూర్తిగా అరికట్టేందుకు పకడ్బందీగా తనిఖీలు నిర్వహిస్తున్నామని ఎస్ఐ తెలిపారు. ప్రజలు ఎవరైనా గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలను వినియోగిస్తున్నా, రవాణా చేస్తున్నా లేదా సరఫరా చేస్తున్నా వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1908 లేదా డయల్-100కు సమాచారం అందించాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. ఈ తనిఖీల్లో నార్కోటిక్స్ స్నైపర్ డాగ్ విక్కి, డాగ్ హ్యాండ్లర్ పీసీ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# చేతి రాత విద్యార్థుల జీవితంపై ప్రభావం

– వనపర్తి జిల్లా సాహితీ కళా వేదిక అధ్యక్షులు పలుస శంకర్ గౌడ్



ఖిల్లా ఘనపురం మే 21 (విజన్ ఆంధ్ర ):విద్యార్థుల అందమైన చేతిరాత వారి భావి జీవితంపై చక్కని ప్రభావం చూపుతుందని సాహితీ కళా వేదిక జిల్లా అధ్యక్షుడు పలుస శంకర్ గౌడ్ అన్నారు. గురువారం స్థానిక రేడియంట్ హై స్కూల్ లో న్యూ స్కిల్ అకాడమీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చేతిరాత శిక్షణ శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. శంకర్ గౌడ్ మాట్లాడుతూ పిల్లల అందమైన చేతిరాత వారిలో క్రమ శిక్షణను,ఏకాగ్రతను, తప్పులు లేకుండా రాసే చిత్తశుద్ధిని అలవాటు చేస్తుందన్న పరిశోధకుల అభిప్రాయాన్ని గుర్తు చేశారు. చక్కని చేతిరాత విద్యార్థులకు మంచి మార్కులను,గురువుల అభిమానాన్ని పొందేలా చేస్తుందని శంకర్ గౌడ్ పేర్కొన్నారు. వేసవి సెలవులలో తల్లిదండ్రులు తమ పిల్లలను ఈ వైపుగా ప్రోత్సహించడం అభినందనీయమని ఆయన తెలిపారు. ఈనాటి కార్యక్రమంలో చేతిరాత శిక్షణ నిపుణులు తరుణ్ మాస్టర్,వ్యాఖ్యాత బైరోజు చంద్ర శేఖర్,రామన్ ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మెన్ దేశి రాములు,బండారు శ్రీనివాస్,నాగేశ్వర రెడ్డి,మద్దిలేటి విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీలో పని కోరే ప్రతి కార్మికునికి పని కల్పించాలి

– అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్

వనపర్తి మే 21 (విజన్ ఆంధ్ర బ్యూరో ) :గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేసే ప్రతి కార్మికునికి పని కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఎన్ ఖీమ్య నాయక్ ఆదేశించారు. గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులు ఈ సంవత్సరము జూన్ వరకు పొడిగించడం జరిగిందని గ్రామీణ ప్రాంతమంలో సద్వినియోగం చేసుకొని పని కోరుకునే ప్రతి ఒక్కరికి పని కల్పించాలని అదనపు కలెక్టర్ సూచించారు. గురువారం అదరపు కలెక్టర్ తన చాంబర్లో ప్రత్యేక అధికారులతో ఉపాధి హామీ పథకంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. గ్రామీణ ఉపాధి హామీ పథకంలో ఏ పని అయినా చేయవచ్చని ప్రస్తుతము కమ్యూనిటీ ఇంకుడు గుంతలు, మ్యాజిక్ ఇంకుడు గుంతలు, రూఫ్ టాప్ జల సంరక్షణ వంటి అనేక రకాల పనులు సృష్టించి పనులు కోరుకునే ప్రతి కార్మికుడికి పని దినాల కల్పించాలని సూచించారు. జాబ్ కార్డు ఉన్న జాబితాను గ్రూపు లో పెట్టాలని, 18 సంవత్సరాల వయస్సు నిండి పని కోరుకునే ప్రతి ఒక్కరికి జాబ్ కార్డు జారీ చేయాలని ఆదేశించారు . ఉదయం 6 గంటల నుండి 11 గంటల వరకు గ్రామీణ ఉపాధి హామీ పనులు ముగించుకొని వెళ్లిపోవచ్చని చెప్పారు. పని వేళల్లో కార్మికులకు చలువ నీడ, మంచినీరు, ఓ ఆర్.ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని సూచించారు. మండల స్థాయిలో, గ్రామ స్థాయిలో సమావేశాలు నిర్వహించి కొత్తగా పనులు సృష్టించడం, పని కోరుకునే వారికి జాబ్ కార్డులు జారీ చేయడం వంటి పనులు చేపట్టాలని తెలియజేశారు. గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పని దినాల సంఖ్యను పెంచితే గ్రామ పంచాయతీలకు సి.సి. రోడ్లు వేసుకోడానికి మెటీరియల్ కాంపోనెంట్ పెరుగుతుందని స్పష్టం చేశారు. ఉన్న జాబ్ కార్డులో ప్రతి రోజు కనీసం 40 శాతం కార్మికులకు పని దినాలు కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. జడ్పీ సీఈవో యాదయ్య, పి డి ఆర్ డి ఓ ఉమాదేవి, మండల ప్రత్యేక అధికారులు తదితరులు

# ఆన్‌సైట్ ఎఫ్ఐఆర్‌తో ప్రజల వద్దకే పోలీసు సేవలు

- ఒక ఫోన్ కాల్‌తో మీ వద్దకే పోలీసు సేవలు
- సంఘటన స్థలానికే చేరుకుని ఎఫ్ఐఆర్ నమోదు చేస్తున్న పోలీసులు
- అత్యవసర సమయంలో ప్రజలకు అండగా జిల్లా పోలీసులు
- నారాయణపేట జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్




నారాయణపేట ప్రతినిధి మే 21 (విజన్ ఆంధ్ర) ప్రజలకు మరింత చేరువయ్యే లక్ష్యంతో నారాయణపేట జిల్లా పోలీసులు ఆన్‌సైట్ -ఎఫ్ఐఆర్ విధానాన్ని సమర్థవంతంగా అమలు చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఫిర్యాదు దారులు పోలీస్ స్టేషన్‌కు రావాల్సిన అవసరం లేకుండా, సంఘటన జరిగిన ప్రదేశానికే వెళ్లి ఫిర్యాదులను స్వీకరించి ఎఫ్ఐఆర్ నమోదు చేసే ఈ విధానం ద్వారా బాధితులకు తక్షణ న్యాయం అందేలా చర్యలు తీసుకుంటున్నామని ఎస్పీ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు త్వరితగతిన, పారదర్శకంగా, నమ్మకమైన పోలీసు సేవలు అందించాలనే ఉద్దేశంతో నారాయణపేట జిల్లా పోలీస్ శాఖ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ ఆన్‌సైట్ ఎఫ్ఐఆర్ విధానాన్ని అమలు చేస్తోంది. బాధితులు పోలీస్ స్టేషన్‌కు రావడానికి ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితుల్లో, సంఘటన స్థలానికే వెళ్లి ఫిర్యాదు స్వీకరించి వెంటనే ఎఫ్ఐఆర్ నమోదు చేయడం ద్వారా బాధితులకు తక్షణ న్యాయం అందించేందుకు ఈ విధానం ఎంతో ఉపయోగపడుతోంది. ప్రత్యేకించి మహిళపై అత్యాచారాలు, చిన్న పిల్లలపై జరిగే నేరాలు, రోడ్డు ప్రమాదాలు, దొంగతనాలు, చోరీలు, గొడవలు, మిస్సింగ్ కేసులు, లైంగిక వేధింపులు, బాల్యవివాహాలు, ర్యాగింగులు, వృద్ధులు, దివ్యాంగులు, గ్రామీణ ప్రాంత ప్రజలు, అత్యవసర పరిస్థితుల్లో ఉన్న బాధితులకు ఈ సేవ ఎంతో మేలు అనేక సందర్భాల్లో ప్రజలుఅత్యవసర సమయంలో పోలీస్ స్టేషన్‌కు వెళ్లలేని పరిస్థితుల్లో 100 డయల్ కు గాని లేదా సంబంధిత పోలీస్ అధికారికి నేరుగా ఫోన్ చేసి సమాచారం అందజేస్తే పోలీసు అధికారులు, సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి తక్షణ చర్యలు ప్రారంభిస్తారు. సమస్య ఎక్కడ జరిగిన ప్రజలకు పోలీసు సహాయం త్వరగా అందాలన్నదే మా లక్ష్యం. ఫిర్యాదు వచ్చిన వెంటనే పోలీసు సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని అవసరమైన చర్యలు తీసుకుంటారు. దీనివల్ల సమయం ఆదా కావడంతో పాటు కేసుల దర్యాప్తు మరింత వేగంగా, సమర్థవంతంగా జరుగుతుందని, వనపర్తి జిల్లా పోలీసులు ప్రజలతో స్నేహపూర్వక సంబంధాలు కొనసాగిస్తూ, ప్రజల్లో భద్రతా భావన పెంపొందించే దిశగా కృషి చేస్తున్నారు. ప్రజలు ఎలాంటి భయం లేకుండా తమ సమస్యలను పోలీసుల దృష్టికి తీసుకురావాలి. ప్రతి ఫిర్యాదుపై బాధ్యతాయుతంగా స్పందించి బాధితులకు న్యాయం అందించేందుకు పోలీసు శాఖ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని ఎస్పీ తెలిపారు. ఈ విధానం ద్వారా ఇప్పటికే పలు కేసుల్లో బాధితులకు వేగవంతమైన న్యాయం అందుతున్నట్లు తెలిపారు. భయపడకుండా ముందుకు వచ్చి సమాచారం అందిస్తే పోలీసు శాఖ ప్రతి బాధితుడికి అండగా ఉంటుందని ఎస్పీ భరోసా ఇచ్చారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే



గోపాల్ పేట మే 21 (విజన్ ఆంధ్ర )మండల కేంద్రానికి చెందిన పలువురు బాధిత కుటుంబాలను వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి గురువారం పరామర్శించారు. గుండె నొప్పితో మృతి చెందిన ఆర్టీసీ డ్రైవర్ చంద్రశేఖర్ మృతదేహానికి ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించారు. చంద్రశేఖర్ ఉద్యోగ రీత్యా ఏదైనా అవసరం ఉన్న తాను ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని కుటుంబ సభ్యులకు ఆయన సూచించారు. అదే గ్రామానికి చెందిన చెన్నూరు బుచ్చన్న పదవరోజు కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరై కుటుంబ సభ్యులను పరామర్శించిన ఆయన పూలమాల వేసి నివాళులర్పించారు. డీలర్ వెంకటయ్య తండ్రి మషన్న వారి కుటుంబాన్ని ఎమ్మెల్యే పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట గోపాల్పేట మండల మార్కెట్ యార్డ్ ఉపాధ్యక్షుడు సత్యశీలరెడ్డి, వనపర్తి పట్టణ అధ్యక్షులు శివన్న, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు యువకులు ఉన్నారు.

## ప్రభుత్వం చేయూత పెన్షన్ లబ్ధిదారులకు ప్రతి మూడు నెలలకోసారి ఆధార్ ధ్రువీకరణ

– కొత్తకోట మునిసిపల్ కమీషనర్ సైదయ్య

కొత్తకోట మే 21 (విజన్ ఆంధ్ర): ప్రభుత్వం చేయూత పెన్షన్ లబ్ధిదారులకు ప్రతి మూడు నెలలకు ఒకసారి ఆధార్ ధృవీకరణ నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నదనీ కొత్తకోట మున్సిపల్ కమిషనర్ సైదయ్య ఒక ప్రకటనలో తెలిపారు. చేయూత పెన్షన్ లబ్ధిదారులందరూ రేపటి నుండి తమ ఆధార్ ధృవీకరణ ప్రక్రియను తప్పనిసరిగా పూర్తి చేసుకోవలసిందిగా కోరారు. ఆధార్ ధృవీకరణ చేయించని యెడల పెన్షన్ రాదనీ. లబ్ధిదారులు ఈ విషయాన్ని అత్యంత ప్రాధాన్యతతో తీసుకోవలన్నారు. ఆధార్ ధృవీకరణ కార్యక్రమం క్రింది ప్రదేశాలలో నిర్వహించబడును: 1. గ్రామ చావిడి 2. ZPHS School, కొత్తకోట 3. బీసీ హాస్టల్ 4. అంగనవాడి పాఠశాల, రాఘవేంద్ర కాలనీ 5. వికలాంగుల భవన్ – బస్తీ దవాఖాన (మదనాపూర్ రోడ్) లబ్ధిదారులు తమకు దగ్గరలో ఉన్న పై కేంద్రానికి వెళ్లి ఆధార్ ధృవీకరణ చేయించుకోవలసిందిగా కొత్తకోట ప్రజలకు సూచించారు.

# ఘనంగా గోలి శ్రీనివాస్ రెడ్డికి జన్మదిన సంబరాలు



కల్వకుర్తి మే 21(విజన్ ఆంధ్ర)తెలంగాణ రాష్ట్ర ఆహార కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి కు వివిధ ప్రజాసంఘాల నాయకులు, అభిమానులు, కార్యకర్తలు ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గోలి శ్రీనివాస్ రెడ్డి సమాజ హితం కోసం నిరంతరం శ్రమించే నాయకుడని కొనియాడారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, సబ్బండ వర్గాల సంక్షేమం కోసం ఎల్లప్పుడూ ముందుండి పనిచేస్తున్నారని పేర్కొన్నారు. నిజాయతీ నాయకత్వానికి ఆయన నిలువెత్తు నిదర్శనమని తెలిపారు.తెలంగాణ ఉద్యమ సమయంలో ప్రజల హక్కుల కోసం గొంతెత్తి పోరాడిన ఉద్యమ నాయకుడిగా ఆయన ప్రత్యేక గుర్తింపు పొందారని అన్నారు. నమ్మిన సిద్ధాంతం కోసం నిస్వార్థంగా కృషి చేస్తూ ప్రజల సమస్యలను తనవిగా భావించి స్పందించే నాయకుడని కొనియాడారు. పార్టీలకు అతీతంగా ఆపదలో ఉన్న ప్రజలకు సహాయం చేస్తూ మానవతా దృక్పథంతో ముందుకు సాగుతున్నారని తెలిపారు. కల్వకుర్తి నియోజకవర్గ ప్రజలకు పెద్దన్నలా అండగా నిలుస్తూ ప్రజల మధ్య జీవిస్తున్న ప్రజానాయకుడిగా ఆయన సేవలు మరువలేనివని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కడ్తాల్, ఆమనగల్, వెల్దండ, కల్వకుర్తి ప్రాంతాలకు చెందిన అభిమానులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని గోలి శ్రీనివాస్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా గోలి శ్రీనివాస్ రెడ్డికి ఆయురారోగ్యాలు, మరెన్నో విజయాలు కలగాలని ఆకాంక్షిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# మిషన్ మధుమేహ దృష్టి



వనపర్తి,మే 21(విజన్ ఆంధ్ర) జిల్లా కలెక్టర్ శ్రీ ఆదర్శ సురభి గారి ఆదేశాల మేరకు "మిషన్ మధుమేహ దృష్టి" కార్యక్రమంలో భాగంగా, వనపర్తి జిల్లా ఆసుపత్రి నుండి తూడుకుర్తి లోని ఎల్వి ప్రసాద్ కంటి ఆసుపత్రి కు కంటి ఆపరేషన్ కొరకు రిఫర్ చేసిన రోగులను తరలించేందుకు జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి శ్రీ డాక్టర్ సాయినాథ్ రెడ్డి గారు మరియు ఎన్సిడి ప్రోగ్రాం అధికారి శ్రీ డాక్టర్ రామచంద్రరావు గారి సహకారంతో ఈరోజు వీపనగండ్ల మరియు ఘనపూర్ మండలాలకు చెందిన రోగులకు ఉ చిత రవాణా సౌకర్యం ఏర్పాటు చేయడం జరిగింది.మిగిలిన మండలాలకు చెందిన రోగుల కోసం కూడా విడతల వారీగా వాహనాలను సమకూర్చనున్నట్లు ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది.అలాగే, రిఫర్ చేయబడి ఇంకా వెళ్లని రోగులు మంగళవారం, గురువారం మరియు శనివారం రోజుల్లో వ్యక్తిగతంగా వెళ్లి అక్కడి వైద్యులను సంప్రదించి ఉచితంగా కంటి ఆపరేషన్లు చేయించుకోవచ్చని జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి గారు సూచించారు.

# డివైఎఫ్ఐ సభ్యత్వ నమోదు

– డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డికోపుల మహేష్



పెద్దమందడి మే 21 (విజన్ ఆంధ్ర ): భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ యువజన ఉద్యమాల వేగుచుక్కని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డికోపుల మహేష్ అన్నారు. గురువారం వనపర్తి జిల్లా కేంద్రంలో డివైఎఫ్ఐ 2026 సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారులి.ఆయన మాట్లాడుతూ దేశంలో రాష్ట్రంలో యువజన సమస్యల పరిష్కారం కోసం పోరాడుతున్న ఏకైక సంస్థ డివైఎఫ్ఐని అన్నారు దేశంలో రాష్ట్రంలో అతిపెద్ద యువజన సంఘంగా డివైఎఫ్ఐ అవతరించిందని తెలిపారు 1980 నవంబర్ 1న పంజాబ్ రాష్ట్రంలో లుధియానా ప్రాంతంలో ఏర్పడిన డివైఎఫ్ఐ స్వతంత్ర సమరయోధులు భగత్ సింగ్ రాజు గురు సుఖదేవ్ సుభాష్ చంద్రబోస్ చంద్రశేఖర్ ఆజాద్ లాంటి మహనీయుల ఆశయాలతో ముందుకు నడుస్తూ దేశ ప్రగతి కోసం పాటు పడుతుందన్నారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న యువజనుల, నిరుద్యోగుల వ్యతిరేక విధానాల పైన అలుపెరుగని పోరాటాలు నిర్వహిస్తుందన్నారు నిధులు నియామకాల కోసం ఏర్పడిన ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగులకు తీవ్ర అన్యాయం పాలకులు చేస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులకు ఇచ్చిన హామీలు అమలు చేయకపోగా రాజీవ్ వికాసం పథకం పేరుతో రాష్ట్రవ్యాప్తంగా వేలాదిమంది యువత స్వయం ఉపాధి కోసం దరఖాస్తు చేసుకున్న రేపు జూన్ 2 నాటికి సంవత్సరం పూర్తి అవుతున్న పట్టించుకోకుండా చోద్యం చూస్తున్నారని విమర్శించారు  నిరుద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలు నిర్వహించే డివైఎఫ్ఐ సంఘంలో యువతి యువకులు పెద్ద ఎత్తున చేరాలని ఆయన పిలుపునిచ్చారు కార్యక్రమంలో మధుగం నరేష్. తేజ. వెంకటేష్. శ్రీకాంత్.రాము.తదితరులు  పాల్గొన్నారు.


# ప్రకృతి వైద్య శిబిరాన్ని ప్రారంభించిన

– మున్సిపల్ చైర్మన్, వాసవి వనిత క్లబ్ చార్టెడ్ ప్రెసిడెంట్



మక్తల్,మే 21 ( విజన్ ఆంధ్ర ) మక్తల్ పట్టణం లో గల శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం నందు మక్తల్ పట్టణ మరియు పరిసర గ్రామాల ప్రజలకు ఉచితంగా ఆర్యవైశ్య అనుబంధ సంఘాలు,వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన  అక్ ప్రెజర్ సుకాస్ కప్పింగ్ వైబ్రేషన్ తెరపి చికిత్స శిబిరాన్ని వాసవి క్లబ్ చార్టెడ్ ప్రెసిడెంట్ మనసాని దేవిపద్మావతి, మున్సిపల్ చైర్మన్ వాకిటి మానస హనుమంతు, వైస్ చైర్మన్ శైవిరెడ్డి అమర్, కౌన్సిలర్ వెంకటేష్ ప్రారంభించారు. అనంతరం వాసవి మాత చిత్రపటానికి వనిత క్లబ్ చార్టెడ్ ప్రెసిడెంట్ మనసాని దేవి పద్మావతి, మున్సిపల్ చైర్మన్ పూజలు చేసి, డాక్టర్లు వచ్చిన అతిథులకు, ప్రజలకు గ్యాస్ ట్రబుల్ నడుము నొప్పి మెడ నొప్పి వంటి  ఆరోగ్య సమస్యలకు సంబంధించిన ప్రకృతి వైద్యాన్ని డాక్టర్ డీకే వైష్ణవ్, విష్ణులు  చికిత్స చేయడం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ వాకిటి మానస హనుమంతు  మాట్లాడుతూ... ప్రజలందరికీ ఉచితంగా ప్రకృతి వైద్య శిబిరాన్ని ఏర్పాటుచేసిన  ఆర్యవైశ్య అనుబంధ సంఘాలకు, వాసవి క్లబ్  వారికి  ప్రత్యేక అభినందనలు తెలిపారు. డాక్టర్ మాట్లాడుతూ... ప్రజలందరికీ అందుబాటులో తమ తమ సమస్యల కోసం  వాసవి మాత దేవాలయంలో ఐదు రోజులు క్యాంపు నిర్వహించామని పట్టణ ప్రజలు ఏ వయసు వారైనా ఏవైనా సమస్యలు ఉంటే ఉదయం 8 నుంచి 12 గంటల వరకు అలాగే సాయంత్రం 5 నుంచి 8 గంటల వరకు ఇక్కడికి విచ్చేసి చికిత్స చేసుకోగలరని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వాకిటి మానస హనుమంతు, వైస్ చైర్మన్ శైవిరెడ్డి అమర్, కౌన్సిలర్ వెంకటేష్, వాసవి వనిత క్లబ్ చార్టెడ్ ప్రెసిడెంట్ మనసాని దేవి పద్మావతి, వాసవి క్లబ్ ప్రెసిడెంట్ మెడిశెట్టి హరికృష్ణ, లైన్స్ క్లబ్ జోన్ చైర్మన్ అనకొండ శ్రీనివాస్, వాసవి క్లబ్ మాజీ అధ్యక్షులు కల్వ శ్రీనివాస్, కట్ట సురేష్, బిలకంటి నరసయ్య, తదితరులు  పాల్గొన్నారు

# నవాబ్‌పేట ఎస్సై విక్రమ్ బదిలీ: బీజేపీ శ్రేణుల సంబరాలు, ధర్నా



- అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎస్సై విక్రమ్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్
- పోలీస్ స్టేషన్ ఎదుట బీజేపీ ఆధ్వర్యంలో భారీ నిరసన
- ఒక వర్గానికే కొమ్ముకాస్తూ అమాయకులైన దళితులని వేధించారని ఆరోపణ
- ఎస్సై విక్రమ్‌ను బర్తరఫ్ చేయాలని అంబేద్కర్ చౌరస్తాలో నినాదాలు

జడ్చర్ల / నవాబ్‌పేట, మే 21,(విజన్ ఆంధ్ర)నవాబ్‌పేట ఎస్సై విక్రమ్ బదిలీ కావడంతో స్థానికులు, బీజేపీ శ్రేణులు గురువారం అంబేద్కర్ చౌరస్తాలో నవాబుపేట పోలీస్ స్టేషన్ కు పట్టిన దరిద్రం పాయిందంటూ  గుమ్మడికాయ లాతో దిష్టి తీసి, టపాకులు కాల్చి, స్వీట్లు తినిపించుకొని సంబరాలు జరుపుకున్నారు. ఎస్సై విక్రమ్‌పై పలు అవినీతి ఆరోపణలు ఉన్నాయని, ఒక వర్గానికి మాత్రమే అనుకూలంగా వ్యవహరిస్తూ అమాయక ప్రజలను ఇబ్బందులకు గురిచేశారని భారతీయ జనతా పార్టీ మండల శాఖ నాయకులు, స్థానికులు ఆరోపించారు. పై అధికారులతో సంబంధాలు పెట్టుకొని అక్రమంగా లక్షల రూపాయలలో సంపాదించారని, అవినీతి సొమ్ముతో ఆస్తులు కూడబెట్టారని బీజేపీ నాయకులు ఆరోపణలు చేశారు. దీనికి నిరసనగా బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్ ఎదురుగా భారీ ఎత్తున ధర్నా నిర్వహించారు. అంబేద్కర్ చౌరస్తాలో సమావేశమైన బీజేపీ నాయకులు, పోలీస్ వ్యవస్థకు మచ్చ తెచ్చేలా వ్యవహరించారని ఆరోపిస్తూ ఎస్సై విక్రమ్‌ను వెంటనే బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. నిష్పక్షపాతంగా విచారణ జరిపి బాధితులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు లక్ష్మీనారాయణ, జిల్లా కౌన్సిల్ మెంబర్ శ్రీనివాసులు, మండల ప్రధాన కార్యదర్శి గణేష్, మండల బీజేపీ నాయకులు నరేష్, సోషల్ మీడియా కన్వీనర్, బూత్ అధ్యక్షులు, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మండల ప్రజలు తదితరులు  పాల్గొన్నారు.